**D**

**CCE PF**
**CCE PR**
**Revised & Unrevised**

ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢ ಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003

**KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD, MALLESWARAM, BANGALORE – 560 003**

ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಪರೀಕ್ಷೆ, ಮಾರ್ಚ್ / ಏಪ್ರಿಲ್, 2019

**S.S.L.C. EXAMINATION, MARCH / APRIL, 2019**

ಮಾದರಿ ಉತ್ತರಗಳು

**MODEL ANSWERS**

ದಿನಾಂಕ : 21. 03. 2019 ] ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L**

Date : 21. 03. 2019 ] **CODE NO. : 04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು
# Subject : First Language — TELUGU

(ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ & ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Fresh & Private Repeater)

[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125

[ Max. Marks : 125

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | భాగ - ఎ<br>(గద్య, పద్య)<br>ఒక వాక్యములో జవాబులు రాయండి : | 16 × 1 = 16 |
| 1. | కల్పన తల్లిదండ్రులు ఎవరు ?<br>*జవాబు :*<br>కల్పన తల్లిదండ్రులు సంయోగిత, బనారసీలాల్ చావ్లా. | |
| 2. | వాణిజ్యవేత్త ఎలాంటి వాడు ?<br>*జవాబు :*<br>వాణిజ్యవేత్త ఆదాయాన్ని పెంచేవారుగాను, సొంత ఉద్యోగం చేసుకొనేవారుగాను ఉంటారు. | |



[ Turn over

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 3. | యువకులు ఏ లక్షణాలకు ప్రతీకలు ? | |
| | **జవాబు :** | |
| | యువకులు తీరని దాహానికి, నిరంతర చెతన్యానికి, అభ్యుదయానికి ప్రతీకలు. | |
| 4. | వాతావరణానికి సంబంధించిన ఒక సామెతను తెల్పండి. | |
| | **జవాబు :** | |
| | కృత్తికలో విత్తితే కుత్తుకలు నిండవు. | |
| 5. | త్రిమూర్తుల రూపం ఎవరిలో దాగి ఉంది ? | |
| | **జవాబు :** | |
| | త్రిమూర్తుల రూపం రెతులో దాగి ఉంది. | |
| 6. | మృగనేత్ర బంగారు చెక్కిలిపె చీకటి ఏమి చేసింది ? | |
| | **జవాబు :** | |
| | మృగనేత్ర బంగారు చెక్కిలిపె చీకటి అగరు చుక్కను పెట్టింది. | |
| 7. | కంబారగారికి జ్ఞానపీఠ ప్రశస్తి దేనికి లభించినది ? | |
| | **జవాబు :** | |
| | కంబారగారికి జ్ఞానపీఠ ప్రశస్తి సమగ్రరచనలకు లభించినది. | |
| 8. | ఈర్ష్య ఎలా పుడుతుందని కర్ణుడు అన్నాడు ? | |
| | **జవాబు :** | |
| | ప్రేమను బలవంతంగా చంపివేస్తే అది ఈర్ష్యగా మారుతుందని కర్ణుడు చెప్పాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 9. | 'వాణి నా రాణి' అని సగర్వంగా చెప్పుకున్న కవి ఎవరు ? | |
| | *జవాబు :* | |
| | 'వాణి నా రాణి' అని సగర్వంగా చెప్పుకున్న కవి పిల్లల మఱ్ఱి పినవీర భద్రుడు. | |
| 10. | గోవులకు సుఖవాసమైన ప్రాంతమేది ? | |
| | *జవాబు :* | |
| | గోవులకు సుఖవాసమైన ప్రాంతం ద్వైతవనం. | |
| 11. | కణ్వుడు ఎలాంటి తపస్వి ? | |
| | *జవాబు :* | |
| | ముని శ్రేష్ఠులలోనే ఇంద్రియాలను జయించిన తపస్వి కణ్వుడు. | |
| 12. | త్రిజట కలలో రాముడెలా కనిపించాడు ? | |
| | *జవాబు :* | |
| | త్రిజట కలలో రాముడు ఏనుగు మీద వస్తున్నట్లు కనిపించాడు. | |
| 13. | సర్వ సద్గుణములలో శ్రేష్ఠమైనది ఏది ? | |
| | *జవాబు :* | |
| | సర్వ సద్గుణములలో శ్రేష్ఠమైనది మితవ్యయం. | |
| 14. | రైతుకు బాగా పరిచయమైన గ్రంథాలేవి ? | |
| | *జవాబు :* | |
| | రైతుకు బాగా పరిచయమైన గ్రంథాలు రామాయణ, భారతములు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 15. | తండ్రి కోసం తన యౌవనాన్నే ధారపోసినదెవరు ?<br>*జవాబు :*<br>తండ్రి కోసం తన యౌవనాన్నే ధారపోసినవాడు పూరుడు. | |
| 16. | దుర్యోధనునికి ఎవరిపై ఈర్ష్య ఉండేది ?<br>*జవాబు :*<br>దుర్యోధనునికి భీమునిపై ఈర్ష్య ఉండేది. | |
| | ***మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :*** | $16 \times 2 = 32$ |
| 17. | కల్పనా చావ్లా ఎక్కడ, ఏ సంస్థలో అంతరిక్షయాత్రకు శిక్షణ పొందింది ?<br>*జవాబు :*<br>కల్పనా చావ్లా అమెరికాలో నాసా సంస్థలో అంతరిక్షయాత్రకు శిక్షణ పొందింది. | |
| 18. | ఉద్యోగానికి, స్వయం ఉపాధికి మధ్య తేడాలను నాల్గింటిని తెల్పండి.<br>*జవాబు :*<br>ఉద్యోగానికి, స్వయం ఉపాధికి మధ్య తేడాలు :<br>*ఉద్యోగం :* 1. ఇతరుల కోసం పనిచేయాలి<br>2. పైవారి సూచనలు పాటించాలి<br>3. ఒకే విధమైన పని<br>4. జీతం ఇంతేవస్తుందని తెలుస్తుంది. ఎక్కువ, తక్కువ తేడాలుండవు.<br>స్వయం ఉపాధి *:* 1. తనకోసమే తానేయజమాని.<br>2. తానే ప్రణాళికను తయారు చేసుకోవాలి.<br>3. కొత్త కొత్తరీతుల్లో మార్పు చేసుకోవచ్చు.<br>4. ఒక్కోసారి ఎక్కువ కావచ్చు తక్కువా కావచ్చు. సాధారణంగా మిగులుబాటుగానే వుంటుంది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 19. | ఉత్తరోత్తరం బలీయాలేవి ? | |
| | *జవాబు :* | |
| | బాహ్యశరీరం, అంతఃశరీరం, ఆత్మ, బుద్ధి, మనస్సు ఉత్తరోత్తర బలీయాలు. | |
| 20. | కంబారగారు ఏ, యే ఊళ్ళలో ఉపన్యాసక వృత్తిని చేశారు ? | |
| | *జవాబు :* | |
| | కంబారగారు బెళగావిలోని లింగరాజు కళాశాలలో, ఉడిపి, సాగర్ లలో ఉపన్యాసక వృత్తిని చేశారు. | |
| 21. | అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ? | |
| | *జవాబు :* | |
| | ప్రపంచంలో ఎంతోమంది సామెతల్ని సేకరించి, సంకలనాలను ప్రచురించారు. గ్రీకు సామెతల్ని సేకరించిన అరిస్టాటిల్ ప్రపంచంలోనే మొదటి శాస్త్రీయ సంకలన కారుడని ప్రఖ్యాతి గాంచాడు. | |
| 22. | వృద్ధ మాతాపితలున్న ఇల్లు ఎలా ఉంటుంది ? | |
| | *జవాబు :* | |
| | వృద్ధ మాతాపితలున్న ఇల్లు నిండుకుండలా, పాలవెల్లిలా వారి బోసినవ్వుల ఆశీస్సులతో మూడు పూవులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతుందనడంలో సందేహం లేదు. | |
| 23. | కర్ణుడు ఎలాంటి అనుభూతిని పొందాడు ? | |
| | *జవాబు :* | |
| | కర్ణుడు మొదటి సారిగా తల్లి హృదయ స్పర్శతాకగానే తన హృదయం ఒక కొండవాగువలె వేగంగా ప్రవహించగా, పొంగిపోయి కర్ణుడు ఆనందమనే సమాధిలో ప్రశాంతమైన మనస్సుతో ఆ మధుర క్షణంలో శాశ్వతమైన, అపారమైన ఆనందానుభూతిని పొందాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 24. | మట్టి దివ్వె ఎందుకు నిలవదు ?<br>*జవాబు :*<br>ఓ వెర్రిదానా! వెచ్చదనం లేని దీపాలను పెట్టాలనుకుంటావేం ? వర్షధారల్లాగా వచ్చే చీకట్లలో మట్టిదీపం నిలవడం వట్టిది. | |
| 25. | ధన, ధాన్య, పుత్ర, బాంధవ జనలాభంబులు దేనితో సరికావు ?<br>*జవాబు :*<br>తాను సుఖంగా ఉంటూ తన శత్రువులు చాలా కష్టాలు పడుతుండటం చూచి సంతోషించడం కంటె ధన, ధాన్యాదులు, పుత్రులు, బంధువులు ఎక్కువ కాదని కర్ణుడు దుర్యోధనునితో చెప్పెను. | |
| 26. | రైతుకు ఇష్టమైన ఆటలేవి ?<br>*జవాబు :*<br>పులి జూదము, పాచికలాట, చదరంగం, పచ్చీసు మొదలైనవి రైతుకు ఇష్టమైన ఆటలు. | |
| 27. | కంబార బాల్యం గురించి తెల్పండి.<br>*జవాబు :*<br>చంద్రశేఖర కంబారగారు బెళగావి జిల్లాలోని హుక్కేరి తాలూకాలోని ఘోడగేరి గ్రామంలో 1937 జనవరి 2 న జన్మించారు. నిరుపేద కుటుంబములో మూడవ సంతానంగా జన్మించారు. చిన్న తనంలో తల్లినోట విన్న జానపద గీతాలు, ఊళ్ళో ప్రదర్శించే బయలాటలు, సంగ్యాబాళ్యడప్పులాట, లావణిగీతాల ఆలాపన కంబారగారి మనస్సులో చెరగని ముద్రవేశాయి. ఇలాంటి స్వచ్ఛమైన, సమృద్ధమైన గ్రామీణ వాతావరణం కంబారగారి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించింది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 28. | కత్తిని వీరమనాయునికి ఇస్తూ రాయలు ఏమన్నాడు ?<br>*జవాబు :*<br>రాయలు వీరమ నాయునికి కత్తిని ఇస్తూ మదాంధుడగు ఆ రాజద్రోహి నాగమ నాయుడుని సజీవంగా బంధించిగాని, అతని శిరమును గాని తెమ్ము. ఇవేమా ఆశీస్సులు. విజయము కల్గుగాక అని ఆశీర్వదించెను. | |
| 29. | రైతుకు అన్నదాత అనే పేరు ఎలా తగి ఉంది ?<br>*జవాబు :*<br>రైతు కృషితో ప్రాణులు జీవం పోసుకుంటాయి. లోకాలు జీవించడానికి రైతు కష్టమే కారణం. రైతు కేవలం అన్నదాత మాత్రమేకాదు. సాక్షాత్తు అన్నమే రైతు. | |
| 30. | సద్గుణాఢ్యుని స్వభావం ఎలాంటిది ?<br>*జవాబు :*<br>మంచి గంధపు చెక్క తాను అరిగిపోతూ కూడా తనలోని సువాసనలచే జనులకు వేడుక కలిగించేటట్లుగా సుగుణవంతుడు తాను కష్టాలలో ఉండి కూడా పరులకు కీడు తలపక మేలు చేస్తుంటాడు. | |
| 31. | ఎలాంటి ప్రాంతాలలో మేయకూడదని ఆవు దూడకు చెప్పింది ?<br>*జవాబు :*<br>నూతుల దరుల్లోను లోతైన చోట్ల, ఎంతగడ్డి ఉన్నా, ఆశతో దాన్ని మేయటానికి వెళ్ళవద్దు. అపాయకరమైన జీవులున్న నీటిని త్రాగటానికి వెళ్ళవద్దని ఆవు దూడకు చెప్పింది. | |
| 32. | పాండవాంగన ఎలా బాధపడాలని కర్ణుడు ఆశిస్తాడు ?<br>*జవాబు :*<br>దుర్యోధనుని భార్యలు ఎంతో గొప్ప సంపదలతో తులతూగుతుండటం చూసిన ఆ ద్రౌపది పట్టుదప్పి, తనను తానే నిందించుకుంటూ మనసులో బాధ పడాలని కర్ణుడు ఆశిస్తాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | సందర్భములను వివరించండి : | 6 × 3 = 18 |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 33. | ప్రకటించి చెప్పెద బాటించి వినుడు. | |
| | *జవాబు :* | |
| | *కవి పరిచయం :* పై వాక్యమును గోన బుద్ధారెడ్డి రచించిన 'త్రిజటా స్వప్నం' పాఠంలోనిది. | |
| | *సందర్భం :* త్రిజట రాక్షస స్త్రీలతో పలుకుతున్న సందర్భములోనిది. | |
| | *వివరణ :* త్రిజట సీతాదేవి దుఃఖాన్ని చూడలేక ప్రక్కకు తొలగి ఒక చోట నిద్రించి కల గని లేచి రాక్షస స్త్రీలను చూచి నేనొక కలగన్నాను. మీకు చెబుతాను వినండి. అని చెప్పటం దీని భావం. | |
| 34. | కొలికి పూస యగుచు హంపి కొమరు మిగులు. | |
| | *జవాబు :* | |
| | *కవి పరిచయం :* పై వాక్యమును సాహితీ శిల్పి రూపనగుడి నారాయణరావు రచించిన 'పురావైభవం' పాఠంలోనిది. | |
| | *సందర్భం :* హంపి గూర్చి కవి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది. | |
| | *వివరణ :* తుంగభద్రానది, ఆంధ్ర భూమాత నడుమున అలంకరించుకొన్న బంగారు మొలనూలుగా అలరుచున్నది. హంపి, దాని కొలికి పూసలాగా భావింపబడుతూ అందంగా ఉన్నది. | |
| 35. | తెలుగు సీమలోని రైతు జీవితం విశిష్టమైనది. | |
| | *జవాబు :* | |
| | *రచయిత పరిచయం :* పై వాక్యాన్ని శ్రీదేవులపల్లి రామానుజరావు రాసిన 'మన తెలుగురైతు' పాఠంలోనిది. | |
| | *సందర్భం :* రైతును ఉద్దేశించి రచయిత పలుకుతున్న సందర్భంలోనిది. | |
| | *వివరణ :* సంవత్సరము పొడవునా రైతు గడియారం వలె పనిచేయుచునే ఉండును. తెలుగు సీమలోని రైతు జీవితం విశిష్టమైనది అని తెలుపుటయే దీని భావం. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మూల్యాపనం | అంకములు |
|---|---|---|

36\. గుణములే పూజా స్థానములు ప్రభూ!

*జవాబు :*

*రచయిత పరిచయం :* పై వాక్యాన్ని డా|| అంతటి నరసింహంగారు రాసిన ‘భువన విజయం’ పాఠంలోనిది.

*సందర్భం :* అప్పాజీ రాయలుతో పలుకుతున్న సందర్భంలోనిది.

*వివరణ :* నాగమ నాయుడు నుండి తన శరీరము మాత్రమే వచ్చినది అని వీరమ నాయుడు రాయలుతో పలుకగా అప్పాజీ గుణములే పూజాస్థానములు ప్రభూ అని రాయలుతో చెప్పుటయే దీని భావం.

37\. ఎటుల వన్నియ దెచ్చెదో నాకు పుత్రికా!

*జవాబు :*

*కవి పరిచయం :* పై వాక్యాన్ని పిల్లల మర్రి పినవీర భద్రుడు రచించిన ‘మమకారం’ పాఠంలోనిది.

*సందర్భం :* కణ్వుడు తన కూతురైన శకుంతలను ఉద్దేశించి పలుకుతున్న సందర్భంలోనిది.

*వివరణ :* ఓ కూతురా! ఇకనుంచి నామీద నీకున్న ప్రేమను అత్తారింటిలోని పెద్దల పట్ల చూపుము. ఇక్కడి ముని కన్యలపై నిలిపిన ప్రేమను, అక్కడి బంధువుల స్త్రీలపైనను చూపుము. ఇష్టాగోష్టి సందర్భాలలో, ఇక్కడి విషయాల ప్రస్తావన చేయక, నిత్యం నీ భర్త సేవలో మునిగి పోయి, నాకు ఎలా కీర్తిని తెస్తావో అని చెప్పుటమే దీని భావం.

38\. ఆమె భావోద్వేగం వర్ణనాతీతం.

*జవాబు :*

*కవి పరిచయం :* పై వాక్యము ‘కల్పనా చావ్లా’ పాఠంలోనిది.

*సందర్భం :* కల్పనా చావ్లా జె.ఆర్.డి. టాటా పయనించిన విమానాన్ని చూసిన సందర్భంలోనిది.

*వివరణ :* ప్రథమ భారతీయ విమాన చోదకుడైన జె.ఆర్.డి. టాటా కల్పనకు స్ఫూర్తిదాయకం. ఆయన పయనించిన విమానాన్ని తొలిసారిగా చూచినపుడు ఆమె భావోద్వేగం వర్ణనాతీతం.

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | **కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | 2 × 3 = 6 |
| | కవి, కాలం | 1 మార్కు |
| | బిరుదం | 1 మార్కు |
| | రచనలు | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 39. | డా॥ బోయి భీమన్న | |
| | *జవాబు :* | |
| | *కవి :* డా॥ బోయి భీమన్న | |
| | *కాలము :* 1911 సెప్టెంబర్ 19 న తూర్పు గోదావరి జిల్లా మామిడి కుదురు గ్రామంలో జన్మించారు. | |
| | *రచనలు :* కావ్యకుసుమాలు | |
| | *బిరుదులు :* కళా ప్రపూర్ణ, కాశీ విద్యాపీఠ్ వారి గౌరవ డాక్టరేట్ | |
| 40. | శ్రీ పి.వి. చలపతిరావు | |
| | *జవాబు :* | |
| | *రచయిత :* శ్రీ పి.వి. చలపతిరావు | |
| | *కాలం :* ఆధునిక కాలం | |
| | *రచనాశైలి :* నిశితపరిశీలన, సులభశైలి, జాతీయమైన పలుకుబడి వీరి రచనలలో కనిపించే ప్రధానమైన లక్షణాలు. | |
| | *విశేషాలు :* వీరు హైదరాబాద్‌లోని బద్రుకా వాణిజ్య సాయం కళాకాలలో ఆంధ్ర ఉపన్యాసకులుగా పని చేసి నివృత్తి చెందారు. | |
| | **క్రింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** | 1 × 4 = 4 |
| | ప్రతి పాదమునకు | 1 మార్కు |
| | నాలుగు పాదములకు | 4 మార్కులు |
| 41. | భూషలుగావు మర్త్యులకు ........................................... | |
| | ............................................................................ | |
| | ............................................................................ | |
| | ............................................... నశియించునన్నియున్. | |
| | *లేదా* | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | ఆకాశంబును భూమియున్ .......................................<br><br>...........................................................................<br><br>...........................................................................<br><br>....................................................... భక్తచింతామణీ!<br><br>*జవాబు :*<br>భూషలుగావు మర్త్యులకు భూరిమయాంగద తారహారముల్<br>భూషితకేశపాశమృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్<br>భూషలుగావు పూరుషుని భూషితు జేయుఁబవిత్రవాణి, వా<br>గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించునన్నియున్.<br>లేదా<br>ఆకాశంబును భూమియున్ పుటలు రెండందెల్ల నీ శక్తియున్<br>నీ కారుణ్యము నీ మహత్వమును నీ నేర్పాదిగా నన్నియున్<br>నీకుట్టల్ చదువంగ వ్రాసితివి తండ్రీ! భావ గర్భంబుగా<br>నాకేమర్థముగాదు నేర్పవె, యనంతా భక్తచింతామణీ! | |
| 42. | పద్య సారాంశమును రాయడం :<br>చులకన జలరుహ తంతువు<br>చులకన తృణ కణము దూది చుల్కన సుమ్మీ<br>యిల నెగయు ధూళి చుల్కన<br>చులకన మఱితల్లి లేని సుతుడు కుమారా!<br>లేదా<br>నిన్ను గని యిన్ని దినములు<br>చన్నిచ్చితి నేను ఋణ వశంబున నిక నీ<br>వెన్నడు నన్ను తలంపకు<br>మన్న! మమత్వమ్ము విడువుమన్న! మనమునన్ | 1 × 4 = 4 |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | *జవాబు :* | |
| | తామర తూడులోని దారం, గడ్డిపోచ, దూది, భూమిపై ఎగసిన ధూళి ఎంతో తేలిక. అలాగే తల్లిలేని బిడ్డ అన్నా చాలా తేలిక అని ఆవు దూడతో పలికింది. | |
| | *లేదా* | |
| | ఓ నాయనా! నిన్ను కని ఇన్ని దినాలుగా పాలిచ్చి పెంచాను. నీకు నాకు ఋణం తీరిపోయింది. ఇకపై నన్నెప్పుడూ గుర్తుకు తెచ్చుకోకు. నాపై ఆశ వదులు కోమని ఆవు దూడకు చెప్పింది. | |
| | **ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం :** | 2 × 4 = 8 |
| | విషయానికి | 3 మార్కులు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 4 మార్కులు |
| 43. | కశ్యపుడు ఇంద్రుని ఆపద నుంచి ఎలాగట్టెక్కించాడు ? | |
| | *లేదా* | |
| | ఇంద్రుడు కృష్ణునితో వజ్రనాభుని గురించి ఏమని చెప్పాడు ? | |
| | *జవాబు :* | |
| | వజ్రనాభుడు ఇంద్రుని వద్దకు వచ్చి నీవు ఎంత కాలం స్వర్గాన్ని పాలించావో, ఇప్పటి నుండి నేను అంతే కాలం పాలించడం న్యాయం. ఓ ఇంద్రా కశ్యపుని సంతానమైన మీకు దానవులమైన మాకు రాజ్యాధికారం సమానమే కదా! ఇదంతా అర్థం చేసుకొని రాజ్యాన్ని వదలి వెళ్ళి పొమ్మన్నాడు. | |
| | ఓ దానవేంద్రా! నీవన్నట్లు మన ఇరు తెగలవారము కశ్యపుని సంతానమైనందున మన వివాదం పరిష్కరించటానికి అతడే తగినవాడు. కాబట్టి మనం ఆమహనీయుని | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | దగ్గరకు వెళ్ళదాము. ఆయన నీకు స్వర్గాధిపత్యాన్ని ఇవ్వమంటె తప్పకుండా ఇస్తాను. నామాట విని ఇంతవరకు నీవు ఎలా ఓర్పు వహించావో, అలాగే చివరిదాకా నడుచుకోక మధ్యలో మానుకోవడం నీలాంటి గొప్పవానికి తగునా ? తియ్యని నోటితో చేదు తినడం న్యాయం కాదు. అని అనేక రకాలుగా నచ్చచెప్పి, అతని తొందరను ఆపడానికి గత్యం లేక కశ్యపుని దగ్గరకు వెళ్ళాను. అప్పుడు ఆ తపోధనుడు యజ్ఞం చేస్తున్నందున మా వివాదాన్ని యజ్ఞం పూర్తయ్యాక చూస్తానని. ఆ రాక్షసుని తగిన మాటలతో శాంతింప చేసి వజ్రపురానికి వెళ్ళమని ఆజ్ఞాపించడంతో ఇంద్రున్ని ఆ ఆపద నుండి కశ్యపుడు కాపాడిన వాడయ్యాడు. | |
| | *లేదా* | |
| | ఓ కృష్ణా! మనస్సు అల్లకల్లోలమైనందున చెప్పడం మరచిపోయాను. ఎదురించలేక పోవడానికి కారణం కూడా బ్రహ్మ ఇచ్చిన ఆ వరప్రభావమే. ఒక నాడు తన సైన్యంతో పాటు వజ్రనాభుడు నా మందిర ద్వారం వద్దకు వచ్చారు. నీతో పని ఉంది మాట్లాడాలని లోనికి చెప్పి పంపించాడు నేను అందుకు తగిన వాళ్ళను నియమించాను. అప్పుడు మెరికల్లాంటి గట్టి రాక్షసులు ఎంతోమంది కండకావరంతో లోనికి గబగబా జొరబడ్డారు. ద్వార పాలురను ఎడాపెడా తన్నారు. అతడు వచ్చి గర్వంతో నా ఆసనంలో దర్జాగా కూర్చున్నాడు. అతనితో పాటు బలవంతంగా అతని అనుచరులందరూ సభలోని మునులు మొదలైన వారిని రెట్టబట్టుకొని అవతలకు ఈడ్చివేసి, తమకు తామే వాళ్ళకు కావలసిన ఆసనాలు ఆక్రమించుకున్నారు. ఇదంతా చూస్తూ తాపసులు, దేవతలు ఆశ్చర్యంలో బిక్కుబిక్కు మంటూ అక్కడక్కడా ఒదిగిపోయారు. | |
| | ఓ యాదవ సింహా! అప్పటి నా పరిస్థితి చెప్పనలవి కాదు. వాళ్ళ దూకుడుతనం చేత ఏం చేస్తారో, ముందు ఏమి జరుగుతుందో తెలియ రాలేదు. ఈ దుర్మార్గుడు మమ్మలనిద్దరిని (శచీదేవి, ఇంద్రున్ని) పట్టు కొని బంధిస్తే దిక్కెవరు ? అని ఇంద్రుడు కృష్ణునితో చెప్పాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 44. | నాగలోకంలో భీమునికి కల్గిన సత్కారాన్ని వివరించండి.<br>*లేదా*<br>అదృష్టవంతులకాపదలు సంపదలుగనే పరిణమించును గదా – దీనిని వివరించండి.<br><br>*జవాబు :*<br><br>విషాహారము తిన్న భీమున్ని దుర్యోధనుడు అతని కాళ్ళు చేతులు కట్టించి గంగలో విసిరి వేయించినాడు. అలా గంగలో పడిన భీముడు నాగలోకము చేరినాడు. అక్కడ కొన్ని విషనాగులు భీముని కాటు వేసినవి. ఆ కాటు వలన అతని ఉదరములో వున్న విషము విఱిగి పోయినది. భీముడు బంధములు తెంపుకున్నాడు. ఇంతలో ఆర్యకుడను నాగముఖ్యుడచటికి వచ్చినాడు. అతడు కుంతీదేవి తండ్రియైన శూరసేనుని తాత. అతడు భీమునెక్కువగా ఆదరించి, సర్వ విషహారమును బలకరము ఐన రసమొకటి యిచ్చి, త్రావించినాడు. నాగరాజయిన వాసుకి భీమునకు రత్నరాసులు బహుమతిగా నొసగి పంపించినాడు.<br>*లేదా*<br>గంగలో బడిన భీముడు నాగలోకము చేరినాడు. అక్కడ కొన్ని విష నాగులు భీముని కాటువేసినవి. ఆ కాటు వలన అతని ఉదరములోని విషము విఱిగి పోయినది. భీముడు బంధములు తెంపుకున్నాడు, ఇంతలో ఆర్యకుడను నాగముఖ్యుడచటికి వచ్చినాడు. అతడు కుంతీదేవి తండ్రియైన శూరసేనుని తాత. అతడు భీము నెక్కువగా ఆదరించి, సర్వవిషహరమును, బలకరమునైన రసమొకటి యిచ్చి, త్రావించినాడు. నాగరాజయిన వాసుకి భీమునకు రత్నరాసులు బహుమతిగా నొసగి పంపినాడు.<br><br>భీముడు సుఖముగా ఇల్లు చెరుకొని జరిగిన కథ అంతయు అన్నకు చెప్పినాడు. యుధిష్ఠిరుడీ సంగతి ఎవరికిని తెలుపవద్దన్నాడు. భీముడార్యక దత్త రస మహిమ చేత నాగాయుత బలుడైనాడు. దుర్యోధనుడు చేసిన మహాపకారము మరుత్సుతునికీ విధముగా మహోపకారమైనది. అదృష్టవంతులకాపదలు సంపదలుగానే పరిణమించును గదా! | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 45. | అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు)<br><br>తెలుగు భాషలో మొదటి మూకీ సినిమా 'భీష్మ ప్రతిజ్ఞను' 1922 లో ఆర్.ఎస్. ప్రకాశ్ నిర్మించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్మించిన తొలి మూకీచిత్రం భక్త మార్కండేయ. 1926 లో పుల్లయ్య కాకినాడలో ఈ చిత్రాన్ని నిర్మించారు. తొలి తెలుగు టాకీ భక్తప్రహ్లాదను హెచ్.ఎం. రెడ్డి నిర్మించారు. 1960 నుంచి తెలుగు చలనచిత్ర పరిశ్రమ వ్యాపారస్థాయిని అందుకుంది. మద్రాసు నుంచి చలనచిత్ర పరిశ్రమ, స్టుడియోలు హైదరాబాద్‌కు తరలిరావడంతో ఈ పరిశ్రమ మరింత అభివృద్ధిచెందింది. ఇటీవలే. హైదరాబాద్‌లో నిర్మించిన రామోజీ ఫిల్మ్‌సిటీ అంతర్జాతీయ ప్రమాణాలతో దేశ విదేశీ దర్శకులను, నిర్మాతలను సైతం ఆకట్టుకుంటోంది.<br><br>*ప్రశ్నలు :*<br>అ) రామోజీ ఫిల్మ్‌సిటీని ఎక్కడ నిర్మించారు ?<br>ఆ) మొదటి మూకీ సినిమా ఏది ?<br>ఇ) భక్త ప్రహ్లాదను ఎవరు నిర్మించారు ?<br>ఈ) తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఎక్కడ నుండి ఎక్కడికి తరలి వచ్చెను ?<br><br>*జవాబు :*<br>అ) రామోజీ ఫిల్మ్‌సిటీని హైదరాబాద్‌లో నిర్మించారు.<br>ఆ) మొదటి మూకీ సినిమా 'భీష్మ ప్రతిజ్ఞ'.<br>ఇ) భక్త ప్రహ్లాదను హెచ్.ఎం. రెడ్డి నిర్మించారు.<br>ఈ) తెలుగు చలనచిత్ర పరిశ్రమ మద్రాసు నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చెను. | 4 × 1 = 4 |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | **భాగ - బి** | |
| | **(వ్యాకరణం, అలంకారం, ఛందస్సు)** | |
| | సరియైన జవాబును ఎన్నుకొని రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 10 × 1 = 10 |
| 46. | సమర + అంగణ = సమరాంగణ — ఇది ఈ సంధియగును.<br>(ఎ) సవర్ణదీర్ఘ సంధి (బి) గుణ సంధి<br>(సి) వృద్ధి సంధి (డి) యణాదేశ సంధి<br>*జవాబు :* (ఎ) సవర్ణదీర్ఘ సంధి | |
| 47. | 'గజం' — దీనికి నానార్థములు<br>(ఎ) కరి, ఇభం (బి) ఐరావతం, ఏనుగు<br>(సి) ఏనుగు, మూడడుగులు (డి) ఏనుగు, కరి<br>*జవాబు :* (సి) ఏనుగు, మూడడుగులు | |
| 48. | 'అవని' — దీనికి పర్యాయ పదములు<br>(ఎ) నభం, పుడమి (బి) ధరణి, ధరిత్రి<br>(సి) ధర, నగం (డి) గగనం, భూమి<br>*జవాబు :* (బి) ధరణి, ధరిత్రి | |
| 49. | వలనన్, కంటెన్, పట్టెన్ — ఈ విభక్తికి ప్రత్యయాలు<br>(ఎ) ద్వితీయా విభక్తి (బి) తృతీయా విభక్తి<br>(సి) చతుర్థీ విభక్తి (డి) పంచమీ విభక్తి<br>*జవాబు :* (డి) పంచమీ విభక్తి | |
| 50. | రామాయణ భారతములు — ఇది ఈ సమాసమగును<br>(ఎ) ద్వంద్వ సమాసం (బి) ద్విగు సమాసం<br>(సి) తత్పురుష సమాసం (డి) కర్మధారయ సమాసం<br>*జవాబు :* (ఎ) ద్వంద్వ సమాసం | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 51. | ఆ, ఈ, ఏ లను ఇలా పిలుస్తారు<br>(ఎ) వృద్ధులు (బి) పరుషములు<br>(సి) గుణములు (డి) త్రికములు<br>*జవాబు :* (డి) త్రికములు | |
| 52. | 'చంపకమాల' వృత్తములో — ఈ గణములు వచ్చును<br>(ఎ) భ, ర, న, భ, భ, ర, వ (బి) స, భ, ర, న, మ, య, వ<br>(సి) న, జ, భ, జ, జ, జ, ర (డి) మ, స, జ, స, త, త, గ<br>*జవాబు :* (సి) న, జ, భ, జ, జ, జ, ర | |
| 53. | భారతమునందలి భాగములను ఇలా పిలుస్తారు<br>(ఎ) స్కంధములు (బి) పర్వములు<br>(సి) కాండలు (డి) సర్గలు<br>*జవాబు :* (బి) పర్వములు | |
| 54. | జాతి, గుణ, క్రియాదులందు ఉన్నది ఉన్నట్లు వర్ణించి చెప్పే అలంకారం<br>(ఎ) ఉపమా (బి) ఉత్ప్రేక్ష<br>(సి) అతిశయోక్తి (డి) స్వభావోక్తి<br>*జవాబు :* (డి) స్వభావోక్తి | |
| 55. | పురము, పట్టణం, విమానం, నగరం — ఇందులో గుంపుకు చెందని పదం<br>(ఎ) పురం (బి) పట్టణం<br>(సి) విమానం (డి) నగరం<br>*జవాబు :* (సి) విమానం | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 4 × 1 = 4 |
| 56. | ఙ, ఞ, ణ, న, మలు : అనునాసికములు :: ఇ.టి.తి లు : ........................ .<br>***జవాబు :*** ఔప విభక్తులు | |
| 57. | క్రేపు : దూడ :: పాషాణం : ........................ .<br>***జవాబు :*** రాయి | |
| 58. | మునిగి : మున్గి :: నీరము : ........................ .<br>***జవాబు :*** నీరు | |
| 59. | దిశ - దెస :: రాక్షసులు - : ........................ .<br>***జవాబు :*** రక్కసులు | |
| 60. | పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము :<br>ఎక్కడి మంత్రతంత్రముల వెక్కడి చక్రములేడపాచికల్.<br>***జవాబు :***<br>భ \| ర \| న \| భ \| భ \| ర \| వ<br>U I I \| U I U \| I I I \| U I I \| U I I \| U I U \| I U<br>ఎక్కడి \| మంత్రతం \| త్రముల \| వెక్కడి \| చక్రము \| లేడపా \| చికల్<br>***లక్షణములు :***<br>1) పై పాదమునందు 'భ, ర, న, భ, భ, ర, వ' అను గణములున్నవి.<br>2) ప్రతి పాదమునందు 20 అక్షరములు గలవు.<br>3) 1-10 వ అక్షరము యతి మైత్రి కలదు<br>4) ప్రాస నియమము కలదు.<br>5) ఇది వృత్త పద్యము<br>6) పై పాదము 'ఉత్పలమాలకు' చెందినది. | 1 × 3 = 3 |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 61. | అలంకారమును వివరించండి :<br><br>నల్ల కల్వల వోలె ఉల్లసిల్లెడునిరుల్<br><br>కాసారములలోన గ్రాలుగాత<br><br>*జవాబు :*<br><br>1) ఉపమేయం : నల్ల కల్వలు<br><br>2) ఉపమానం : ఇరులు<br><br>3) ఉపమావాచకం : వోలె<br><br>4) సమాన ధర్మం : కాసారములలోన గ్రాలు గాత<br><br>ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను వర్ణించుట వలన ఇది ఉపమాలంకారమగును. | 1 × 3 = 3 |
| | **భాగ - సి**<br>**(సామెత, లేఖ మరియు వ్యాసం)** | |
| 62. | సామెతలను వివరించడం :<br><br>సాధనమున పనులు సమకూరు ధరలోన.<br><br>*లేదా*<br><br>దాసుని తప్పు దండముతో సరి.<br><br>*జవాబు :* | 1 × 3 = 3 |
| | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | ఉదాహరణకు | 1 మార్కు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | | అంకములు |
|---|---|---|---|
| 63. | **ఒకదానికి లేఖ రాయడం :** | | 1 × 5 = 5 |
| | నీ ఉన్నత విద్యాభ్యాసం కోసం బదలీ పత్రం కోరుతూ ముఖ్యోపాధ్యాయునికి లేఖ. | | |
| | లేదా | | |
| | నీవు చూసిన విహార యాత్రా విశేషాలను వివరిస్తూ మిత్రునికి లేఖ. | | |
| | *జవాబు :* | | |
| | | స్థలం, తేది, సంబోధన | 1 మార్కు |
| | | విషయానికి | 2 మార్కులు |
| | | ముగింపు | 1 మార్కు |
| | | చిరునామ | 1 మార్కు |
| | | మొత్తం | 5 మార్కులు |
| 64. | **ఒక వ్యాసమును రాయడం :** | | 1 × 5 = 5 |
| | * విద్యార్థులు - క్రమశిక్షణ | | |
| | * బాలకార్మిక వ్యవస్థ - నిర్మూలన | | |
| | * కంప్యూటర్ | | |
| | *జవాబు :* | | |
| | | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | | విషయానికి | 3 మార్కులు |
| | | ముగింపు | 1 మార్కు |
| | | మొత్తం | 5 మార్కులు |